అ మెరికన్ కె-మెరా
ఇంతే కచ్చి
నది అమెరికన్
గ్లిషు కెమెరా.
వసినిక గూడ
దీనికి మంచి
పోటీ తీయుచున్నను ప్రతి కెమెరా తో
కోలువండి. 18 పోటీ లకు ఎలిగుణ.
ఉచితము. ఖరీదు రు 18/- పోస్టేజీ రు 1/4
PARKER WATCH Co
168, Harrison Road Calcutta. 7

ఆంధ్రపత్రిక

ఆరోగ్య మందిరము
బెజవాడ
ఇప్పుడు రోగులు నివసించుటకు చక్కటి మంచి గదులు- శ్రీ విప్రగర్భ డాక్టరు అనసూయ లక్ష్మి ఎలిగారు మద్రాసునుండి వచ్చి ఈ నెల 28-వ తేదీ మొదలు 31 వ తేదీవరకు విజయవాడలో నుండి. రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.
బెజవాడ. 21-6-48. | మేనేజరు, నర్సింగ్ హైదరాబాదు, గవర్నమెంటు.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 83 THURSDAY 24th JUNE 1948 వెల ఒక అణా { Founder: K Nageswara Rao

పాకిస్థాన్ రాజధానినుండి విమానాల్లో హైదరాబాద్‌కు ఆయుధాల సరఫరా

శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు ప్రభుత్వ భవనంలోని దర్బార్ హాలులో గవర్నర్ జనరల్ అధికార స్వీకార సమయమున (జూన్ 21) "ప్రమాణ వచనమును" చదువుచున్న దృశ్యం.

యథార్థమును తెలుపవలసిందని బ్రిటన్, పాకిస్థాన్‌లకు భారతప్రభుత్వ లేఖ

ఇట్టి అక్రమరవాణాను ఆపుటకు అధినివేశ ప్రభుత్వం అతి కఠినచర్య తీసుకోవచ్చు

ఐక్యరాజ్యసమితికి పిర్యాదు చేసే విషయమై నైజాంప్రభుత్వ సన్నాహాలు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 22: పాకిస్థాన్‌నుండి హైద్రాబాదుకు విమానములమీద రహస్యముగా ఆయుధ సామగ్రి నేరవేయబడుచున్నదని "డైలీ టెలిగ్రాఫ్" (లండన్ పత్రిక) కరాచీ విలేఖరి తన పత్రికకు ఇటీవల పంపిన వర్తమానము ఎంతవరకు యథార్థమో తెలుసుకొనుటకు భారతప్రభుత్వం తీవ్రంగా దర్యాప్తులు జరుపుచున్నదనీ, ఈ వార్త నిజమైతే హైద్రాబాదు సాగించుచున్న దర్యాప్తారమును మట్టుపెట్టుటకు భారతప్రభుత్వం చాలా కఠినమైనచర్యలు తీసుకొనగలదనీ నమ్మకముగా తెలియుచున్నది. డైలీ టెలిగ్రాఫ్ విలేఖరి పంపిన ఈ వార్త ఎంతవరకు సత్యమో తెలుపవలసిందని, భారత ప్రభుత్వం నేరుగా పాకిస్థాన్, బ్రిటిష్ ప్రభుత్వములనే సంజాయిషీ కోరినట్లు తెలియుచున్నది. ఈ వార్త నిజమని తేలితే, భారత ప్రభుత్వం మరికొన్ని నిర్దిష్టమైనచర్యలు తీసుకొనవలెనని యోచించుచున్నది.

డైలీ టెలిగ్రాఫ్ విలేఖరి కథనం

లండన్‌లోని డైలీ టెలిగ్రాఫ్‌కు ఆ పత్రిక కరాచీ విలేఖరి పంపిన సమాచారం ఇది: గడిచిన కొలదివారములనుండీ కరాచీ హైదరాబాదుల మధ్య రహస్యముగా ఆయుధరవాణా జరుగుచున్నదన్న మాట నిస్సంశయం. హైదరాబాదు పరిస్థితి ఆవాటి కానాడు శాంతికి ప్రమాదకరముగా పరిణమించుచున్నదన్న అభిప్రాయము, దీనితో మరింత బలపడుచున్నది. ఆయుధవ్యాపారం చాలా లాభదాయకమైన వ్యాపారం. ఇక నైజాం మోహవసంతుడు. తుపాకులు, ఆటోమాటిక్ ఆయుధములు, చేతిబాంబులు, మందుగుండుసామాను అతనికిష్టము యెంతైనా అవసరం. దీనికితోడు, పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఇండియానీడికి వీలైనంత మందిని రెచ్చగొట్టి రహస్యముగా వైమన్యములను రాజేయ్యి. లెనని ఆరాట పడుచున్నది; కాశ్మీరులో, పాకిస్థాన్ ఇటువంటివ్యాపారం సాగించడంలో యిప్పటికే చాలా అవకాశం గడించి ఆరితేరిన. ఇటి పరిస్థితిలో నైజాం కోరికకు పాకిస్థాన్ ప్రభుత్వం తివకుతానై అద్భుతసులుతుందనుకోడం

(2-వ పేజీ చూడుడు)

భారతచక్రవర్తి బిరుదు
లండన్ గజెట్టు ప్రకటన

లండన్, జూన్, 22 నాడు 'భారత చక్రవర్తి' అను బిరుదును విసర్జించినట్లు నేటిరాత్రి ప్రకటితమైన లండన్ గెజెట్టు తెలుపుచున్నది.

ఈ ప్రకటన పలితంగా బ్రిటిష్ నౌకాదళములనుండి, పత్రములనుండి, ఇతరములనుండి, బహుశః కొన్ని స్థానములనుండి 'భారత చక్రవర్తి' అను మాటను తొలగించబడును. రాజగారు యిపుడు ఆర్ ఐ. (రెక్స్ ఇంపరేటార్) అని సంతకము చేయుదురు. కాని ఆర్. అని సంతకము చేయును.

కృష్ణా జిల్లా గ్రామాలపై నైజాం సైనికులతో రజాకార్ల దాడి

సరిహద్దుకు అరమైలు ఈవలనున్న శివపురంలో లూటీలు, గృహదహనాలు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, జూన్ 23. 20 మంది రజాకార్లు తుపాకులు చేతపట్టుకొని నిన్న సంగటివారం ఉదయము హైదరాబాదు సరిహద్దు ప్రాంతములవండి ఇండియన్ యూనియన్ సరిహద్దులోగల శివపురం అనే గ్రామంలోకి ప్రవేశించి దాడిచేసినట్లు కృష్ణాజిల్లా మేజిస్ట్రేటు ఆర్. యస్. మలయప్పన్‌గారికి జిల్లా పోలీసు సూపరింటెండెంటు [illegible] రజాకార్లు వైదొలిగిన గ్రామంలోకి [illegible] కొన్ని తుపాకులుండ్లను గాలిలో కాల్చి వారట. అప్పనివిని ఆ గ్రామస్థులు స్త్రీలు పురుషులు భయపడి పొలాలలోకి పారిపోయినారట. అంతట రజాకార్లు గ్రామస్థుల యిండ్లలోనుండి దాదాపు 7000 ల వరకు ఆస్తులను నగదును దోచుకొని అల్లిటితో అగ్గంటించి అక్కడ నుండి పురుషులను స్త్రీలపై దౌర్జన్యచర్యలు జరిపినారు. సంగయ్య అనే 7 యేండ్ల బాలుని తుపాకి గుండ్లతో కాల్చివేసినారు. రామయ్య అను 80 యేండ్ల గ్రామస్థుడు తీవ్రగాయములు పొంది ఆసుపత్రిలో ప్రమాదస్థితిలో నున్నాడు. రజాకార్లు రెండు గస్తీ బృందములు తనులచెట్టిరి. రెండుయిండ్లను బూటచేసినమీదట వాటిని కూడా తనులచెట్టినారు. ఈ దాడి దాదాపు ఒకగంటసేపు జరిగినది. ఈ రజాకార్లు హైదరాబాదు ప్రాంతంలో యూనియన్ సరిహద్దుకు 3 మైళ్లలో గల ఖుదిరపట్నం నుండివచ్చిరి. శివపురం అనే గ్రామం ఇండియన్ యూనియన్‌లో హైదరాబాదు సరిహద్దుకు ½ మైలులోనున్నది.

(2-వ పేజీ చూడుడు)

క్రొత్త రైల్వే ఇంజనుల సప్లయి

కే. సి. బాఖ్లెగారి లండను ప్రయాణం

బొంబాయి, జూన్ 22: ఇండియా ప్రభుత్వపు రైల్వేల చీఫ్ కమీషనరగు కే. సి. బాఖ్లెగారు నేటిరాత్రి బొంబాయి నుండి ఇంగ్లాండుకు విమానంమీద ప్రయాణమైనారు.

ఇండియా ప్రభుత్వపు రైల్వేలకు ఇంజనులను కొనవలసి ఉన్నందున లండనులో ఇంజనులను సంబంధించిన వేర్వేరు యంత్రభాగములకు ఆర్డరుయిచ్చి తెప్పించుటకున్న నేరగా ఉండేటటువంటి బోగీలను తయారు చేయించు విషయములో చేరవలసిన దనటకన్నూ వెళ్ళారు.

వీరు ఫ్రాన్సు, బెల్జియం, స్విట్జర్లాండు అమెరికాకూడా వెళ్లవలసిన చెప్పారు. భారతదేశములో ఇంజనులను, బైలుపెట్టెలను తయారుచేయు కార్ఖానాలను నెలకొల్పుటకై లభిస్తే యంత్రనిపుణులను పెద్దలను సంపాదించు విషయములో ప్రయత్నము చేయనున్నారు. భారతప్రభుత్వ ప్రతినిధి లెఖకు యీపనిమీద ఈనెలకే జర్మనీకి పంపబడెను.

ఇండియాలో యిప్పుడు మొత్తము 7,192 రైల్వే ఇంజనులు ఉపయోగములో నున్నవి. వీనిలో 680 ఇంజనులు చాలా పాతవి. అంటే 40 ఏండ్లకంటె ప్రాతవి. ఇంకా కూలిన్ని పెంటువాటికి 240 బ్రాడ్ గేజ్ ఇంజనులన్నా, 38 మీటరుగేజ్ ఇంజనులన్నా కావాలి. వీనికొరకై అమెరికాకు, ఇంగ్లాండుకు, కెనడాకు ఆర్డరులు ఇవ్వడమైనది 1-4-1949 నాటికి యీ ఇంజనులు డెలివరీకాగలవని యెదురుచూచుచున్నాము. 460 కొత్త ఇంజనులు అప్పటికి సమకూరుచుండగలవు. పాతబడిన ఇంజనులు తీసివేసి నాటికిస్థానే 150 కొత్త యింజనులను నడిపింపబడుచున్నవి. వీటికొరకు పరిహద్దుల వద్దనుండి పశ్చిమ బెంగాలు వద్దను ఉన్నటువంటి నిఘాలాంపద్ద నొక ఇంజనుల ఫ్యాక్టరీ నిర్మింపబడుచున్నది. ఆ నిర్మాణము 1950 సంవత్సరము నాటికి పూర్తికాగలదు. ఈ ఫ్యాక్టరీలో సాలీనా 120 ఇంజనులు 120 బొగీలు తయారు చేయబడగలవు. తాత్కాలికముగా యింకొక ఫ్యాక్టరీ కలదు. దానిలో ఇంజనుల నిర్మాణం యిందులో ఇంజనులు 1950 సం॥ నాటికి ఇంజనులు నిర్మాణము కాగలవు. లండనుకు చేరిన తిమ్మట అనట ఇండియా ప్రభుత్వపు ఖజానా మంత్రియగు షణ్ముగం శెట్టిగారిని కలిసినారనెను. తాను చేయుగోరే పనికి సంబంధించిన ఆర్థిక వ్యవహారములకు గూర్చి మాట్లాడెదను.



మౌంట్‌బాటన్ పతి గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారి నుండి కలాం విమానాశ్రయం వద్ద సెలవు తీసుకొంటున్న దృశ్యం.

భారత ప్రధాని పండిట్ నెహ్రూ మరియు మౌంట్‌బాటనకు వీడ్కోలు పలుకుచున్నారు.

లార్డ్ మౌంట్‌బాటన్

మాల్టా, జూన్ 22: లార్డ్ మౌంట్‌బాటన్, ఆయన పతి, కుమార్తెయగు ప్రమీలా మౌంట్‌బాటను నేటిరాత్రి విమానములో భారతదేశమునుండి యిచ్చటికి వచ్చిరి. వారు మధ్యధరా కాకదళాధిపతి అడ్మిరల్ సర్ ఆర్థర్ పవర్ అతిథులుగా నుందురు. విమానాశ్రయము వద్ద వీరికి ఒక ఫైడర్ దళము అభివాదన గావించెను.

వాషింగ్టన్, జూన్ 22: స్వతంత్ర యూదు రాజ్యమైన ఇజ్రాయిల్ తాత్కాలిక ప్రభుత్వంతో రాయబారి సంబంధముల నెలకొల్పుకొనుటకు ట్రూమాన్ అధ్యక్షుడు నిశ్చయించుకొనెను.

నైజాంనుండి వచ్చివేస్తున్న మార్వాడీలపై రజాకార్ల దౌర్జన్యం

మధిర స్టేషన్‌వద్ద రైలునుండి దింపి యావత్తు సొమ్మును అపహరించినట్లు వార్త

విజయవాడ, జూన్ 22 హైదరాబాదులోని ప్రముఖ మార్వాడీ వర్తకులు మొత్తం 35 మంది (వీరిలో 11 మంది స్త్రీలు, 3 గురు పిల్లలుకూడ కలరు) హైదరాబాదునుండి విజయవాడకు ప్యాసింజరు బండిలో వచ్చుచుండగా నిన్న సాయంకాలం మధిర స్టేషనుదగ్గర 20 మంది సాయుధ రజాకార్లు వీరు ఎక్కిన పెట్టెలో మారి వీరి ఒలవంతంగా దించి లాగివేసినారని యిక్కడకువచ్చిన వార్తలను బట్టి తెలియుచున్నది. వీరివద్ద దాదాపు 5 లక్షల రూపాయల విలువల బంగారు నగలు కలవని చెప్పుకొంటున్నారట. వీరిలో శాంతిలాల్, వెంకటలాల్, సులసీరామ్, సంగూరాయ్, మోహన్‌లాల్ అను ఆయిదుగురు మార్వాడీ వర్తకులు నిన్న ఉదయం

(2-వ పేజీ చూడుడు)

అమెరికాలో అధికారానికి రాగల రిపబ్లికన్ పార్టీ వైదేశిక విధానం

ఫిలడల్ఫియా మహాసభ తీర్మానాలు

ఫిలడల్ఫియా, జూన్ 22: వచ్చే నవంబరునెలలో, అమెరికన్ అధ్యక్షస్థానమునకు జరుగనున్న ఎన్నికలలో పోటీచేయనిమిత్తం తమ అభ్యర్థిని యెంచుకొనుటకై, అమెరికన్ రిపబ్లికన్ పార్టీ యీరోజుకడ్డ సమావేశమై, విదేశాంగ రాజనీతిలోనూ, దేశీయపరిపాలనా వ్యవహారములలోనూ, ఎట్టి విధానమును అవలంబింపదలచినదీ స్పష్టపరచెను.

ప్రస్తుత వేళయు, విదేశీయసమస్యలపై, రిపబ్లికన్ ప్రణాళికము యే విధానము అవసరించునదీ జాగ్రత్తగా నిర్వచించుచూ పార్టీకార్యవర్గము కొన్ని తీర్మానములు తయారుచేసెను. ఈ తీర్మానములు, రేపు పార్టీ సర్వసభ్యసమావేశములో ఆమోదింపబడును

నైజాంతో, మైత్రిసంబంధముల అభివృద్ధికి తాను విదేశాంగవిధానమునే మేమనుసరించెదము శాంతికామకమైన దేశములన్నింటితోనూ సహకరించి, వాటి ఆర్థిక పునర్నిర్మాణమునకు తోడ్పడెదము. ఆర్థికముగా అమెరికా శక్తి లేనిచోటుగా, మార్షల్ ఐరోపా పునరుద్ధరణ ప్రణాళిక సూత్రముల ననుసరించి, ఆయాదేశముల పునర్నిర్మాణమునకు చేయూత నిచ్చెదము

స్వేచ్ఛ, న్యాయములపై జరిగే దురాక్రమణను ప్రతిఘటించుటకు, ఆయాదేశములు సమష్టిగా వ్యవహరించవలెనను సూత్రమును మేము విశ్వసించెదము. దురాక్రమణ ప్రతిఘటన విషయములో ఐక్యరాజ్యసమితి ప్రపంచమునకు ఉత్తేజ ఆశాజ్యోతియను నమ్మకములో, శక్తిని మేము సంపూర్ణముగా ఒలపగ్గెదము. రహస్యనులు పరిపరచుటకు ప్రయత్నించుము. దాని, మన ఆశయములకు హానిలేకుండ రష్యాతో మైత్రి అంగీకరించెదము. ఈ విషయములో మార్గము అమెరికా విదేశాంగ మంత్రిగా వ్యవహరించిన జేమ్స్ బర్న్స్ కి॥ రోడ్ ఐలాండ్ అగ్రతుడు అనుసరించిన విధానమునే అనుసరించెదము

యుద్ధానంతరం మన ఆక్రమణాధీనంలో వచ్చిన భూభాగములలో, స్వపరిపాలనను స్వయంపోషకత్వము కలిగినంత త్వరలో నెలకొల్పెదము: ఈ ప్రాంతములందు శాంతి వ్యవస్థలో యేర్పడిన దురాక్రమణ సంధి వమునగాకుండా జాగ్రత్తగా కనిపెట్టుచుండుము అని కార్యకర్తలు, తీర్మానములలో రిపబ్లికన్ పార్టీ ప్రభుత్వ విదేశాంగవిధానము నిర్వచించుచున్నది.

ఆంతర్జాతీయ పరిపాలనా వ్యవహారములలో, రిపబ్లికన్ పార్టీ ఈ క్రింద విధానమును ప్రకటించెను.

"ప్రభుత్వ దుబారాఖర్చును ప్రభుత్వ ఋణమును తగ్గించుటకూ, ధనోల్బణమును నిర్మూలించుటకు పాటుపడెదము. ద్రవ్యవిలువలేని పరిస్థితిలో ఇలకాలికి, ఉత్పత్తిని పెంపొందించెదము.

పరిపాలనా వ్యవహారములలో, ఆర్థిక, పరిపాలనా అంకెలకు సరిగా వాలెను, అని సోవియట్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సోకోలోవిస్కీ, పాశ్చాత్యరాజ్యముల తాలూకు మిలిటరీ గవర్నర్లను హెచ్చరించెను. బ్రిటిషు, అమెరికన్, ఫ్రెంచి గవర్నర్లు మువ్వురూ, విడివిడిగా సోకోలోవిస్కీకి లేఖలు వ్రాయుచూ, బెర్లిన్ సోవియట్ ఆక్రమిత జర్మనీ భూభాగముగా తాము పరిగణించమని స్పష్టపరచిరి ప్రత్యేకించి మిలిటరీ

(2-వ పేజీ చూడుడు)

బెర్లిన్‌తో సహా తూర్పు జర్మనీ అంతటా ద్రవ్యచలామణి సంస్కరణ: రష్యా ఎదురెత్తు

జననివాసములకై బొంబాయిలోని రాజమందిరాలు

బొంబాయి, జూన్ 22 బొంబాయిలోని ప్రజలకు తగినన్ని నివాసగృహములు లభించుటలేదు. బొంబాయిలో చాలామంది సంస్థానాధీశులకు చెందిన రాజమందిరము లనేకము కలవు. ఈ రాజమందిరములను తమపశవరచవలెనని బొంబాయి ప్రభుత్వము కోరదలచియున్నది. ఆ విషయమై ఏమి చేయవలెనో బొంబాయి ప్రభుత్వము ఆలోచించుచున్నదని నమ్మకముగా తెలియుచున్నది. ఖాళీగావున్న యిండ్లను గవర్నమెంటు పశవరచుకొనుటకు ప్రభుత్వానికి అధికారి మెసంగుచు ఒక చట్టము కానిపనిచేయుచున్నది. ఆ కానిపనిమి ననుసరించి ఈ రాజమందిరములను తీసికొనవచ్చును

బెర్లిన్ నగరంనుంచి వైదొలగవలసిందిగా పాశ్చాత్య రాజ్యాలకు సోవియట్ హెచ్చరిక

బెర్లిన్, జూన్ 21: తూర్పు జర్మనీ అంతటా, ఆక్రరాజ్యాధిపత్యమయ ఆధిపత్యం క్రింద వున్న బెర్లిన్ నగరం నాలుగు ప్రాంతములలోనూ, శుక్రవారము నుండి ద్రవ్యచలామణి సంస్కరణాలు అమలు జరుపబడునని సోవియట్ అధికారులు, నేడు ప్రకటించిరి.

ఆర్థికముగాగాని, రాజకీయముగాగాని, పరిపాలనా వ్యవహారరీత్యాగాని, ఏ దృష్టితో చూచినప్పటికి, పాశ్చాత్యరాజ్యములు బెర్లిన్‌లో వుండుటకు తగిన కారణ మేమీ కన్పించదని, బెర్లిన్ నగరం యావత్తు సోవియట్ ఆక్రమిత జర్మనీకి చెందినదే గనుక, సోవియట్ ద్రవ్యమానమును అంగీకరించి తీరవలెను లేదా, ఆర్థిక, పరిపాలనా అంకెలకు సరిగా వాలెను, అని సోవియట్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సోకోలోవిస్కీ, పాశ్చాత్యరాజ్యముల తాలూకు మిలిటరీ గవర్నర్లను హెచ్చరించెను. బ్రిటిషు, అమెరికన్, ఫ్రెంచి గవర్నర్లు మువ్వురూ, విడివిడిగా సోకోలోవిస్కీకి లేఖలు వ్రాయుచూ, బెర్లిన్ సోవియట్ ఆక్రమిత జర్మనీ భూభాగముగా తాము పరిగణించమని స్పష్టపరచిరి ప్రత్యేకించి మిలిటరీ

(2-వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

సర్వధారి సం॥ జ్యేష్ఠ బ॥ తృతీయ
1948 సం॥ జూన్ 24 గురువారం
సూ॥ తృతీయ రా॥ 10 45 తు॥ పా॥ 10 56 వర్జ్యం
ప॥ 2-22 ల 5-8 సు.

బ॥ చవితి జూన్ 25 శుక్రవారం
సూ॥ చవితి రా॥ 12 53 శ్రవ ప॥ 1-33 వర్జ్యం
పా॥ 6-1 ల 7-49 సు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ జ్యేష్ఠ బ॥ తృతీయ
గురువారం

ఆసియా అశాంతి

రష్యాను పాలించువారు యావత్తు ప్రపంచమును పాలింపగలరను యూరపియన్ రాజ్యాంగ తంత్రజ్ఞుల భావము నిరాధారమైనదిగాదని, నిర్హేతుకమైనదిగాదని ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరము వివిధ ప్రాంతములందలి రాజకీయ పరిణామములు స్పష్టము చేయుచున్నవి. రెండు సంవత్సరములలో తూర్పు యూరపు రాజ్యము లన్నింటియందును సోవియట్ రష్యా తన కనుకూలమైన కమ్యూనిస్టు ప్రభుత్వములను నెలకొల్పకలిగెను. పాశ్చాత్యరాజ్యములు అమెరికా కలసి పశ్చిమ జర్మనీని చేతుచేయుటతో, తూర్పు జర్మనీకూడ సోవియట్ రాజ్యమైనది. చెకస్లవేకియాలో సంపూర్ణమైన కమ్యూనిస్టు ప్రభుత్వము ఏర్పడుటతో, తూర్పు యూరపు నందే గాక, మధ్య యూరపు నందును, సుస్థిరమైన సోవియట్ అధీన దేశములు ఏర్పడినవి.

మధ్య యూరపునుండి దూర ప్రాచ్యము వరకు తన ప్రాబల్యమును విస్తరింపచేసుకొన కలిగిన పక్షమున బ్రిటన్, అమెరికా ఇతర పాశ్చాత్య ప్రజాస్వామిక రాజ్యములు అన్నియు ఏకమైనను తృతీయ సంగ్రామము సంభవమై అయినను అట్టి సంగ్రామమున విజయము తమదే కాగలదని సోవియట్ రష్యా విశ్వాసము, సోవియట్ రష్యా సంస్థాపకుల లక్ష్యము, ఆశయము ప్రపంచ కమ్యూనిస్టు రాజ్యస్థాపనమే. ప్రపంచ రాజ్యములన్నింటిలో కమ్యూనిస్టు విప్లవమును ప్రోత్సహించుటకు 1930 పూర్వము వరకు మాస్కో పాలకులు ప్రయత్నించిరి. 1927 వ సంవత్సరములో ప్రాచ్య దేశములలో ఈ విధానమును అమలుజరుపయత్నించెను. చైనాయందు విప్లవమును రేకెత్తించుటకు శాయశక్తుల ప్రయత్నించిరి. ఆ ప్రయత్నము లేవియు ఫలింపలేదు. 1930 నుండి, దేశకాలావసరములననుసరించి ఈ విధానమును తాత్కాలికముగ విరమించిరి. ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలమున, మిత్ర రాజ్యముల అనుమానముల నివృత్తిచేయుటకు అంతర్జాతీయ కమ్యూనిస్టు పక్షమును రద్దు చేయుట జరిగెను. కాని మాస్కో విధానము మాత్రము మార్పుచెందలేదు. గత సంవత్సరము యూరపియన్ రాజ్యములన్నింటికి ఒక "కమ్యూనిస్టు వార్తాప్రచారక సంస్థ"ను నెలకొల్పిరి. పూర్వపు అంతర్జాతీయ కమ్యూనిస్టుపక్షము నిర్వహించిన పనులనే ఈ సంస్థ నిర్వహించుచున్నది.

కాని ఈ సంస్థ కార్యరంగము పరిమితము కావలసివచ్చెను. ఎట్టి ఉదాత్త సిద్ధాంతములపైన, మహోన్నత సూత్రములపైన వివిధజాతుల సంఘటితపరచ ప్రయత్నించినను, పరీక్షాసమయమున ప్రజలు జాతీయాభిమానులై ఈ అంతర్జాతీయ తత్వమును విసర్జింతురని, రష్యా గ్రహించెను. యుద్ధకాలమున రష్యా ప్రజలను దేశాభిమానులుగ, తీవ్రజాతీయవాదులుగ మార్చుటకు ప్రయత్నించెను. అందుకొరకు జార్ కాలపు యుద్ధవీరులను సైతము శ్లాఘించుచు ప్రచారమును కొనసాగించిరి. అంతేగాక ద్వితీయ సంగ్రామానుభవము వలన మాస్కో అధికారులు మరొక విషయమునుకూడ గ్రహించిరి. పారిశ్రామికముగ అభివృద్ధి చెందిన పాశ్చాత్య రాజ్యముల సమస్యలు, పరాధీన దేశములుగనున్న ప్రాచ్యరాజ్యముల సమస్యలు భిన్నమైనవని, పరాధీన దేశములందు ప్రజలు తీవ్రజాతీయవాదులని వీరు తెలుసుకొనిరి. జపాన్ నిర్విరామముగ సలిపిన ప్రాంతీయాభిమాన ప్రచారము ఫలించినది. అందువలన ప్రాచ్య, పాశ్చాత్య దేశములకు ఒక సంస్థ సాధ్యముగాదని గుర్తించి, ప్రాచ్య దేశములకు వేరుగ ఒక "కమ్యూనిస్టు వార్తాప్రచార సంస్థ"ను స్థాపింపదలచిరి. బాంగుకాక్‌లో తొలి సమావేశమునకు సన్నాహములు జరుగుచున్నవి.

గత అర్ధ సంవత్సరముగ ఈ ప్రాంతములందు జరుగుచున్న సంఘటనలను గమనించిన దూర ప్రాచ్యమునందు కూడ ఈ వుద్యమము బలపడుచున్నట్లు స్పష్టమగుచున్నది. ముఖ్యముగ బ్రహ్మ, మలయాలందు కమ్యూనిస్టు కార్యక్రమములు నానాటికి పెరిగిపోవుచున్నవి. తెచటి ఆర్థిక పరిస్థితులు కూడ, కమ్యూనిస్టు ప్రాబల్యాభివృద్ధికి తోడ్పడుచున్నవి. ముఖ్యముగ మలయాయందు బ్రిటిష్ యజమానుల తోటలందు కార్మికులస్థితి అధ్వాన్నముగనున్నది. కార్మికుల సమ్మెలు సామాన్యాలు సంఘటన లైపోయినవి. అసలు సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నించక కమ్యూనిస్టులు అణచివేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. చైనా నుండి అసంఖ్యాకముగ కమ్యూనిస్టులు ఈ ప్రాంతమునకు వచ్చుచుండిరి. చైనాయందును కమ్యూనిస్టు యుద్ధచర్యలను స్థగితరము చేయుచుండిరి. బర్మాయందు ఏర్పడిన కమ్యూనిస్టు ముప్పును ఎదుర్కొనుటకు ఫాసిస్ట్ నాటి అనుసరించుచుండిన విధానమును బ్రిటిష్ ప్రభుత్వము కొనసాగనివ్వలేదు. బర్మాలో కమ్యూనిజంకు స్థానము లేకుండ చేయవలసెనని బ్రిటన్ ఒడంబడిక కుదిరినను పురస్కరించుకొని హెచ్చరికలు చేయుచుండెను.

వాస్తవమునకు ఆసియా దేశములందు కమ్యూనిస్టు పక్షము బలపడుటకు, ఆ దేశముల పునరుద్ధరణ విషయమై బ్రిటన్, అమెరికాలు అనుసరించుచున్న సంకుచిత విధానమే కారణము.

ఇటీవల ఉదకమండలమునందు జరిగిన ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారముల సంఘములందు బ్రిటన్, అమెరికా ప్రతినిధుల ప్రసంగములు రష్యా సామ్రాజ్య విస్తరణ కార్యకలాపము సఫలమగుటకు ఉపకరించినవి. వీరి అననుకూల విధానము వలన ఆసియా పునరుద్ధరణ దుస్సాధ్యమగుటయు, కమ్యూనిస్టు శక్తులు బలపడుటయు జరుగును. ఈ ప్రమాదమును నివారించుటకు వేరొక మార్షల్ పథకము ప్రయోజనకరముకాజాలదు. ఆర్థిక అధిపత్యమును సంపాదించుటకుగాక, ప్రజల అభిమానమును, కృతజ్ఞతను, సహకారమును పొందుటకు ఎలైన విధానమును అనుసరింపవలెను. అదొక్కటే శక్తివంతమైన సాధనము. అది గుర్తింపక ఏమి చేసినను, ఎట్టి సైనికచర్యలు జరిపినను, కేవలము నేల విడిచి సాము చేసినట్లగును. ప్రస్తుతము అధికారమునందున్న వర్గముల బెదిరించిగాని, లాలించిగాని ఈ ముప్పును నివారింప ప్రయత్నించిన ప్రమాదము తీవ్రతరమై ఈ ప్రభుత్వముల పదభ్రష్టతకేగాక, అసలు ప్రజాస్వామిక రాజ్యము లన్నింటికి ముప్పు వాటిల్లును.

కాశ్మీరు కమిషను ఉభయపక్షాలకు ఆహ్వానము

జనీవా, జూన్ 22. జులై 6 తేదీ చాయల జనీవానుండి కరాచీ, న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్న ఐక్యరాజ్య సమితి కాశ్మీరు కమిషనులో చేరుటకు రెయిసన్ ఆఫీసరును పంపవలసినదిగా ఇండియా పాకిస్థాన్లు కోరబడినవి. కమిషను నందలి 5 సభ్యులు ప్రతినిధులు మొదట కరాచీనుండి లాంఛనంగా పాకిస్థాను ప్రభుత్వమువారిని దర్శింపదలచి తరువాత ఢిల్లీ వెళ్ళి ఇండియా ప్రభుత్వమువారికి తమ ప్రశంసను అర్పించెదరని అనుకొనుచున్నారు. మొదటివిచారణ ఢిల్లీలో జరుగును.

ఐక్య రాజ్య సమితి సర్వసభ్యసమావేశానికి నెహ్రూ ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 23: వచ్చేనెల సెప్టెంబరు 21 వ వారంలో పారిస్‌లో జరుగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశమునకు భారత ప్రతినిధివర్గ నాయకుడుగా ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూయే స్వయముగా హాజరగునని తెలియుచున్నది. జనరల్ అసెంబ్లీ సమావేశములో పని పూర్తిచేసుకొన్న పిమ్మట నెహ్రూ పారిసునుంచి అమెరికా ప్రధాన మంత్రుల సమావేశమునకు హాజరగుటకై లండను వెళ్లును.

మంత్రివర్గం సంఖ్య: ప్రధాని యభీష్టము

మదరాసు, జూన్ 23: మంత్రివర్గంలో ఖాళీలనుంచి పని యమై ఆలోచన యేమని యీనాళ ప్రతికాప్రతినిధులు ప్రధాని శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డిగారిని అడుగగా ఆ విషయమై యిప్పటికి యింకా ఎట్టి నిర్ణయము జరుగలేదనియు మంత్రివర్గంలో ఏర్పడిన రెండు ఖాళీలను పూర్తిచేసి సంఖ్య 13 కియాట లేక కష్టము లేదనియు ఆ సంఖ్య 12 అయినా లేదా 14 అయినా అయి యుండుట గంచిదనే అభిప్రాయం తెలిపి

పోర్టుపోలియోల తాత్కాలిక పంపకం

మదరాసు, జూన్ 23: శ్రీ [illegible] మంత్రి శ్రీనియల్ గారు గారు చూస్తూండగ పోర్టుపోలియోలలో మద్యనిషేధము మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారికి ట్రాన్స్‌పోర్టు, రిజిస్ట్రేషను పోర్టుపోలియోలను మంత్రి శ్రీ దెజవాడ గోపాలరెడ్డిగారిని ఒప్పగించినున్నా.

పెర్త్ అమిన్, జూన్ 23: పాలస్తీనాలో యూదులకు యూదులకు అంతఃకలహం ప్రజ్వలించినట్లు యీ ఉదయం తెలియవచ్చినది ఐక్యరాజ్యసమితి యుద్ధవిరమణ, పరిశీలకుల ప్రధాన కార్యాలయమునకు కమచూపూరు లోయలో, లేఅపిన్ తీరంలో 800 మంది యూదు వాలంటీర్లను ఉగ్రవాదులు సైనికులు దించుటకు ప్రయత్నించగా ఇజ్రాయిల్ సైనికులు ప్రతిఘటించుటతో యీ సంఘర్షణ ప్రారంభమయ్యెను.

హైదరాబాదు ఆయుధాలు

(1-వ పేజీ తరువాయి)

పట్టి అవి వేరుపడే. కాగలకు అనేకరకముల విమానములను అసంఖ్యాకముగా బాడుగకు తీసుకొని వీటి మీద పాకిస్థాన్ ప్రభుత్వము విరివిగా ఆయుధములను పట్టుచేయుచున్నది. హైదరాబాదు భవిష్యత్ హోదా విషయమై ఏర్పడిన వివాదము సంస్థాన ప్రభుత్వము ఐక్యరాజ్యసమితికి నివేదించి తీరుతుందని కరాచీలో అధికారులు సర్వసామాన్యంగా అభిప్రాయపడుచున్నారు. ఇది ఇండియా ప్రభుత్వమునకు కోపకారణం కాగలదనడంలో సందేహమాత్రము సంశయం లేదు. కాని నైజాం సలహాదారులు ఏనికికూడా ఇష్టము లేక్కచేయక స్థితిలో లేరు. కారణం పరిస్థితులు ఇదివరకే క్రుతి మించి రాగాన పడినవి. భద్రతామండలి దాకా ఈ వివాదను ఈడ్చి పాకిస్థాన్ నైజాంకు యథాశక్తిగా తోడ్పడుతుంది.

నైజాం రాజ్యాంగ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్ ఆదివారంనాడు విమానంమీద లండన్‌కు బయలుదేరేముందు, పాకిస్థాన్ విదేశాంగమంత్రితో దీర్ఘసంభాషణ జరిపెను. నైజాంతరపున మాంక్టన్ త్వరలోనే ఈవివాదమీద న్యాయస్థానానికు ఒయలుగునని కూడా తెలియుచున్నది."

నైజాం సమస్యపై సమితికి పిర్యాదు?

మాంక్టన్ పరిశీలిస్తున్నట్లు లండన్ వదంతులు

లండన్, జూన్ 21: హైదరాబాదు రాజ్యాంగసలహాదారు, సర్ వాల్టర్ మాంక్టన్ ఈరోజున లండన్ వస్తాడు. మాంక్టన్ ఇకముందు ఏమిచేసేది ముందుగా తెలియపరచలేదని ఆయన కార్యాలయంలో తెలుస్తున్నది. సాధ్యమైనంతత్వరలో అమెరికా వెళ్ళి ఐక్యరాజ్యసమితి యెదుట నైజాంసమస్యను పెట్టదానికి ఉన్న అవకాశాలను సర్ వాల్టర్ మాంక్టన్ పరిశీలిస్తాడని హైదరాబాదు పరిస్థితిని గమనిస్తూ ఉన్నవారు అంటున్నారు.

హైదరాబాదుకు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం లేకపోయినా సమితికి అభ్యర్థన చేసుకొనడానికి అవకాశం ఉన్నదని భారతీయులతో తన సంబంధాలు శాంతిని భంగపరచేలాగా ఉన్నాయని హైదరాబాదు వారంటే నట్లయితే హైదరాబాదుకు ఆ అధికారం ఉన్నదనే తెలుస్తున్నది. హైదరాబాదు పరిస్థితిలో ఇదివరలో యూదు కార్యాలయం అర్జీలపై సమితికి ఫిర్యాదు చేసింది.

హైదరాబాదు సమితికి ఫిర్యాదుచేసినట్లయితే, ఇండియా కౌంటర్వెయ్యుటందని పలుపక్క పోటుండా చేయడానికై బ్రిటన్ వీటోను ప్రయోగించవచ్చునని కొందరు పత్రికావిలేఖరులు సూచిస్తున్నారు.

హైదరాబాదు అభిప్రాయాలు నైట్‌హుడ్‌కు తెలియునని గ్లోబ్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు అయితే హైదరాబాదుకు ఇండియాకు ఉన్న వివాదవిషయంలో లేక పక్షపాతంలోని బ్రిటిష్ ప్రతినిధి వర్గం కాశ్మీరువిషయంలో భారత, పాకిస్థానుల వివాదం దర్బారులో అనుసరించిన విధానాన్నే అనుసరించవచ్చును.

"యుద్ధకాలంలో నేను శాంతి పనుయంలోనేను నైజాం మొదట్నించీకూడా బ్రిటన్‌కు చాలా విధేయుడుగానూ ఆప్తస్నేహితుడుగానూ వ్యవహరించుచూ వచ్చెను. కాని బ్రిటన్‌లో రాజ్యము చేయుచున్న సామ్యవాద ప్రభుత్వము ఇండియా అధికారమును స్వీకరించి రాబోయున్న సమయములో, హైదరాబాదును కాగ్రమణమండి రక్షించుటకు స్నేహపూర్వకముగా నైజాంలో చిరకాలముండ చేసుకొన్న ఒప్పందమును చుట్టజుట్టి బుట్టదాఖలు చేసివచ్చెను. ఇప్పటికి అనేక సార్లుగా ఇండియా ప్రభుత్వం హైదరాబాదును శాంతిపథ్రములు దిగ్బంధనచేసి ఉపేక్షపడకుండా చేయుచున్నది. ఐక్యరాజ్యసమితి తన మిత్రరాజ్యమునైపైబడి గొంతు పిసుకుతుండగా బ్రిటిష్ ప్రభుత్వం కుట్లు తప్పగించి చూస్తూ ఊరుకున్నది. ఐక్యరాజ్యసమితి యెదుట తయారైన ఈ వివాదను తీసుకొని వెళ్లుటకు మనము ప్రయత్నించలేము. గడచిన కొలది సంవత్సరములలోనూ మిత్రద్రోహులుమనే అపఖ్యాతిని మనం అపరిమితముగా ఆశించలేము.

రష్యా ఎటు రైతు

(1-వ పేజీ తరువాయి)

సంస్కరణలను పెర్లిన్ నగర మంతటా అమలుజరుపవలసినదని, పెర్లిన్ పురపాలక సంఘం, మార్షల్ పాలకులు నిర్బంధించి ఆజ్ఞాపించెను. బ్రిటిషు, అమెరికన్, ఫ్రెంచి మిలిటరీ గవర్నర్లు తమ తమ ప్రాంతములలో యీసంస్కరణలను విస్తరించిరనుట నిస్సందేహమే. కడచినవారం పాశ్చాత్య జర్మనీలో ద్రవ్యధనమాణి సంస్కరణలను పాశ్చాత్యరాజ్యములు అమలుజరుపుటచే, తూర్పుజర్మనీలోనూ పెర్లిన్ నగరమంతటను, ద్రవ్యధనమాణి సంస్కరణలను అమలుజరుప నిశ్చయించుకొంటిమని, సోవియట్ మిలిటరీ గవర్నర్ పాలకులు విస్కీ బ్రిటిషు, ఫ్రెంచి, అమెరికన్ మిలిటరీ గవర్నర్లకు లేఖలవ్రాసెను. జూన్ 28 తేదీ పాత, రీచ్‌మార్కులు, రెండు మార్కులు, మిత్రమండలి మార్కులు తూర్పు జర్మనీలోనూ, పెర్లిన్ లోనూ, చలామణిలో ఉండవు.

ఉత్తరజర్మనీగాని, మధ్యదేశంగాని, పెర్లిన్, సోవియట్ ఆక్రమిత జర్మనీకి చెందినదని కాను ఒప్పుకోలేదని బ్రిటిష్ మిలిటరీ గవర్నర్లు రాబర్ట్సన్ పాకులాడి విస్కీకి సమాధానమిచ్చెను. అమెరికన్ మిలిటరీ గవర్నర్ టూయిస్ క్లేగూడాయిదే సమాధానం పంపెను. బ్రిటిష్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని, వాళ్లు అగ్రరాజ్యాల నిపుణులు, ద్రవ్యధనమాణి సంస్కరణలను చర్చించుటకు యీ రోజు ఉదయం సమావేశమైరి కాని సమావేశం నిష్ప్రయోజనంగా పరిణమించినట్లు తెలియవచ్చెను.

రజాకార్ల దాడి

(1-వ పేజీ తరువాయి)

పటంబంబులో పక్క నాంపల్లి స్టేషను లో విజయవాడ పోవు పాసింజరు రైలులోని ఒక పెట్టెలో ఎక్కినారు. పాయంకాలమునకు ఆ బండి మధిర స్టేషనుకు వచ్చినది మధిరస్టేషను విజయవాడకు 30 మైళ్ల దూరములో నిజాం సంస్థానంలో నున్నది నాంపల్లినుండి మధిరకు వచ్చువరకు వీరి ప్రయాణమున కేరు ఆటంకము కలిగించలేదు. రైలు మధిర స్టేషనులోకి రాగానే 30 మంది పాయుధ రజాకార్లు ప్రత్యేకంగా మార్వాడీలుఉన్న పెట్టెలో దూరి వారిని బలవంతంగా కిందికి లాగివేసినారు. రజాకార్లు యీవిధంగా మార్వాడీలను దౌర్జన్యంగా కిందికి లాగుచుండగా స్టేషను అధికారులుగాని, రైల్వేపోలీసులుగాని జోక్యం కలిగించుకొనలేదు. రజాకార్లు వీరిని ఏ సామానును తూర్పుగా కిందికి లాగుకరకు రైలు స్టేషన్లోనే నిలిపివేయబడెను ఆ రైలులోని విజయవాడకు వచ్చుచున్న హైదరాబాదులోని మిఠాయి వర్తకుడు ఛేదులాల్ జగన్నాథ్ అను మార్వాడీ తనకుంగానిజమువాపెకుచ్చెను. ఈ పైమయములు వన్నిటినీ అతడే తెచ్చెను. మార్వాడీస్త్రీలు పెట్టెలోనుండి కిందికి దిగుటకు పన్నాయించుచుండగా రజాకార్లు దౌర్జన్యంగా వారినికూడా కిందికి లాగివేసినారు. ఆ స్త్రీల కంఠమీద దాదాపు లక్ష రూపాయల విలువగల వజ్రపు నగలు వున్నవి. వారిని ఏమైనదో ఇంకా తెలియలేదు అనికూడ అతడు చెప్పెను. ఈ విషయమును గురించి ఇండియా గవర్నరు జనరలకు, ప్రధానమంత్రికి, సర్దార్ పటేల్‌గారికి, రాజేంద్ర ప్రసాద్‌గారికి టెలిగ్రాములు పంపబడెను. మార్వాడీ కుటుంబములకు రక్షించుటకు వెంటనే తగు చర్య తీసుకొనవలసిందని ఆ టెలిగ్రాములలో కోరబడెను.

అనేకొండినద్ద రజాకార్ల అత్యాచారాలు

అనెకొండి, జూన్ 21: ఇక్కడ 15 రోజులకంటుట రజాకారు కాంతమంది నది ఒడ్డున ఒక శిబిరమును ఏర్పాటు చేసుకొని అచ్చటి ప్రజలను పీడించుచున్నారు. ఆ మధ్యనిచే ప్రజాప్రతినిధులకు సమాచారము లేదు. దర్బారమున్న యూనియన్ ప్రజలు భయపడుచున్నారు. (ఒ. వి.)

మలనూర్ సంఘటనపై సరిగా దర్యాప్తు జరపకనే నైజాం నివేదిక తయారుచేసెను

ఇండియా ఏజెంటు జనరల్ కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, జూన్ 23: మలనూర్ సంఘటనపై ఇండియా హైదరాబాదు ప్రభుత్వములు సంయుక్త విచారణ జరిపినవనీ, యూనియన్ వారు సులభ్యయూనియన్ ప్రజల మూలముగానే సంభవించినట్లు ఈ విచారణవలన తేలినదనీ చెప్పుచూ నైజాంప్రభుత్వం నిన్న చేసిన ప్రకటనను ఇండియా ఏజెంటుజనరలు కార్యదర్శి నేటిరాత్రి ఖండించెను. నైజాం ప్రభుత్వ ప్రకటనను విమర్శించుచూ కార్యదర్శి పత్రికలకు నేటిరాత్రి ఈదిగువ ప్రకటనను విడుదలచేసెను: ఈ దర్యాప్తులో ఒక్క సాక్షినిమాత్రమే విచారించుటకు పిలుపబడినది; ఆ విచారించిన ఒక్కడుకూడా నైజాం ప్రభుత్వోద్యోగి. ఇతడు యుంకములాఖాలో ఆసిస్టెంటు సూపరింటెండెంటుగా పని చేయుచున్నాడు.

తగినన్యాయధి లేనందున జిల్లా మాజిస్ట్రేటు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు విచారణకు హాజరుకాలేక పోయినారు. నైజాం సూపరైవైజింగ్ ఆఫీసరు జూన్ 30 వ తేదీన ఈ సంయుక్త విచారణకూర్చి నిశేదిక ముసాయిదాను తయారుచేసెను. తరువాత ఇండియా ఏజెంటు జనరలు కార్యాలయమునకు చెందిన సూపరైవైజింగు ఆఫీసరు ముసాయిదా జదివి అందులో కొన్ని సవరణలు చేయవలసి ఉన్నదని హైదరాబాదు ప్రభుత్వమునకు చెందిన ఆఫీసరుతో చెప్పెను. అప్పుడు నైజాం ఉద్యోగి తాను మర్నాడు ప్రొద్దునవచ్చి కలుసుకుందునని మార్పులు చేయుటగూర్చి అప్పుడు ఆలోచించవచ్చునని చెప్పి జారిపోయెను. కాని జూన్ 21 వ తేదీన ఉభయులూ కలుసుకున్నప్పుడు, హైదరాబాదు ఉద్యోగి తాను ఆదివరకే నిశేదిక ముసాయిదాను పై అధికారికి పంపివేసితినని చెప్పెను. అంతేకాక ఇండియా ప్రభుత్వమునకు చెందిన ఆఫీసరు పగటి ఉద్యోగిలపై అధికారుడ కొందరుపడి ముసాయిదాను పంపివందుకు అధికారిపంచుచు అతనికి ఈ క్రింది సందేశమును మ్రాతపూర్వకముగా అందజేసెను—నిషీ!,

మలనూర్ సంఘటనపై మనము తగినంత మంది సాక్షులను విచారించలేదనీ కాబట్టి నిర్ధారణగా ఒక అభిప్రాయమునకు వచ్చుటకు సాధ్యముకాదనీ, నేను మీకు లోగడనే చెప్పియుంటిని. మీకు అభిప్రాయము మీ ముసాయిదాలో సరిగా వ్యక్తపరుచుటలేదనికూడా నిన్న అభ్యంతరము తెలిపి ఉంటిని. ఈ విచారణలో నైజాం ప్రభుత్వోద్యోగి చెప్పిన సాక్ష్యమునకు ఇతరులవి ఇవ్వజాలుదనీ, మీరు యీ ప్రభుత్వపు సాక్షులకు కూడా విచారించి సంగతి సందర్భములు సాకల్యముగా తెలుసుకొన్నమీదటగాని ఒక అభిప్రాయమునకు వచ్చుటకు వీలుపడదనీ, మీ ముసాయిదాలో విస్పష్టము చేయవలెనని కోరుచున్నాను. ఇది ఇండియా ఏజెంటుజనరలు కార్యాలయంలోని సూపరైవైజింగు ఆఫీసరు వారి సందేశం. ఎప్పుడూ లేదు. వారుకేలు పెద్ద ఉద్యోగులకు స్థిరగతులు నివేదించవలెను. నైజాంప్రభుత్వం ఈ నియమమును ఉల్లంఘించుట చాలా విచిత్రముగా కన్పించక మానదు."

రిపబ్లికన్ పక్ష విదేశ విధానం

(1-వ పేజీ తరువాయి)

సైన్యములకు, జాతి విభేదముల ప్రకారము, విభజింపబడ్డతిని స్త్రీ ఘటించెదము. కమ్యూనిస్టుల వణచుటకై తయారైన చట్టములను కట్టుదిట్టముగా అ అజరిచెదము, అవసరమైతే కొత్త శాసనములను నిర్మించెదమని వాగ్దానము చేయుచున్నాము పెనెటల్ లాండెర్‌బర్గ్ అంతర్జాతీయ ఆశయము గురించే ఎక్కువగా, రిపబ్లికన్ పార్టీ విశాలాంధ్రాన్ని సర్వచింపబడెను రిపబ్లికన్‌పార్టీ సమావేశం దోరణిమాను కాండిడేట్ గ్రాంట్‌పార్టీలో రెండుక్కువ ప్రాబల్యమున్నట్లు స్పష్టపడెను.

ట్రూమాన్ అధ్యక్షుని పాలన కుట్రల ప్రణాళికనే, కొన్నిసరణలతో రిపబ్లికన్ పార్టీ ఆమోదించెను. రిపబ్లికన్‌పార్టీపక్షపాతంలో అతివాదులకు పరిమితమైన విజయంమాత్రమే లభించెను పార్టీ స్వంత నిబంధనల విధానమంటూ యేంటుకు లక్ష పోయెనని, యిక్కడి రాజకీయోద్యోగుల వాగ్ప్రక్షేపమునుపయోగించినట్లు మద్రాసుప్రభుత్వం ప్రకటిస్తున్నది.

రాజాజీపై హైద్రాబాదు ఆశలు

హైదరాబాదు, జూన్ 22 ఇండియా గవర్నర్ జనరలు పదవికి రాజగోపాలాచారిగారు నియమింపబడుట ఇండియా హైదరాబాదు సంబంధములకు సద్భావనూచకమనీ, మహాత్మాగాంధీజీ బోధించిన అహింసా సిద్ధాంతమును త్రికరణ శుద్ధిగా ఆదరించువాడున్నూ, సమ్యగ్దర్శనవాదియున్నూ, విశేష రాజకీయ ప్రజ్ఞగలవాడున్నూ అయి వుండుటచేత రాజాజీ ఉభయపక్షములకు సంతృప్తికరముగా ఈ సమస్యను పరిష్కరించగలడనీ యక్కడి రాజకీయ వర్గములు అభిప్రాయపడుచున్నవి

నిజాంఉద్యోగి అరెస్టు

విశాఖపట్నం, జూన్ 23. ఈ పట్టణానికి చెందిన నిజాం ప్రభుత్వ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు అబ్దుల్ వహీదరాజేశ్వరరావును నేటి మధ్యాహ్నం 3 గం. అక్కడి స్థానిక పోలీసులు అరెస్టుచేసిరి. వారు నిజాంప్రభుత్వ ఉద్యోగమునకు రాజీనామా నిచ్చినట్లు రాజేశ్వరరావు తెలియజేసెను. అయితే నేటి సాయంకాలం విజయవాడకు తీసుకొని వెళ్లబడెను. (స్వ. వి.)

మచిలీపట్నంలో ముస్లింల అరెస్టు

మచిలీపట్నం, జూన్ 22 ఇనుగుదురు స్టేషన్ పోలీసులు నేడు 5 గురు ముస్లింలను ఒక హిందువును నిజాం ఏజెంట్లుగా పరిచేయుచున్నారను అనుమానంతో అరెస్టుచేసిరి. వీరు స్థానిక జైలులో నుంచబడిరి. (స్వ. వి.)

మునిసిపల్ కౌన్సిలర్ల అరెస్టు

కర్నూలు, జూన్ 22 స్థానిక మునిసిపల్ కౌన్సిలర్లు ఖాన్‌సాహెబ్, జి. హైదర్‌సాహెబ్, ఖాజాఇబ్రహీం అనువారిని, ఆనరరీ చెంచి మాజిస్ట్రేటు బాజా మియాను, యాసీన్ అను వర్తకుని నేటి వుదయం పోలీసులు సి. పి. సి. 151 సెక్షన్ కింద హైదరాబాద్ పరిహద్దు పరిస్థితి సందర్భంలో అరెస్టుచేసిరి. ఇదే విధంగా నంద్యాల మునిసిపల్ కౌన్సిలర్లు దాదే ఖాన్‌మరాని, నజీరుల్, హుమాయాయిలను మరి నలుగురు ముస్లింలను నేటి ఉదయం పోలీసులు అరెస్టుచేసి కర్నూలునకు తీసుకొనివచ్చిరి. (స్వ. వి).

కృష్ణా గ్రామాలపై దాడి

(1-వ పేజీ తరువాయి)

గ్రామానికి 6 మైళ్లలో మాత్రమే పోలీసు స్టేషనున్నది ఈ పురంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లుగానీ, అక్కడి ప్రజలకు ఆయుధాలుగాని లేవని తెలియుచున్నది. ఈ దాడి విషయాలు కృష్ణాజిల్లా మేజిస్ట్రేటుకు పోలీసు సూపరింటెండెంటుకు తెలుపబడినవి.

జూన్ 21 వ తేదీ సోమవారం రాత్రి యీనిని తిరువూరు తాలూకాలోని రుసికి పాడు గ్రామంమీదికి 20 మంది హైదరాబాదు సైనికులు దాడిచేసినట్లు సైన్ వార్తా కృష్ణజిల్లా మేజిస్ట్రేటుకు వచ్చినది. హైదరాబాదు సైనికులు, తునికిపాడు యీనియన్ ఇండియన్ యూనియన్ సైనికుల పోలీసు శిబిరాలమీద కత్తిపోటులను ప్రయోగించుచూ దాడి గావించిరి. అపుడు మన సైనికులు పోలీసు సిబ్బంది ఎంటనే వారి తెగుర్కొని 20 రోజుల సుపోకిసుండ్లను ప్రేల్చి హైదరాబాదు సైనికులను తరిమివేసిరి. మన పోలీసుల కాల్పిగాయాలు తగులలేదు.

సైనికుల నష్టములు తెలియవు. ఈ వార్త అందినవెంటనే కృష్ణజిల్లా మేజిస్ట్రేటు ఆర్. యస్. సుబ్బుస్వామిగారు స్థానిక సైనికాధికారులతో యీ విషయంగూర్చి ఆలోచించినారు ఎటువంటి పరిస్థితి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికిగూడా విషయాలు తెలియజేయబడెను. జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరవులకు గాను ఎదురు చూచుచున్నారు.

హైద్రాబాదు కమ్యూనిస్టుల వద్ద ఆయుధాలు

యూనియన్ పోలీసుల వశం

చెన్నపురి, జూన్ 22 కొల్లూరు గ్రామానికి (గుంటూరుజిల్లా, నర్సారావుపేట తాలూకా) వాలుకపైన్ల పరిపాలనలో కేవలం హైదరాబాదు కమ్యూనిస్టులకు చెందిన 9 పాటు తుపాకులు, రెండు రివాల్వర్లు, 2 కత్తులు, 3 కత్తులు, ఏడుబరిలు కాట్రిడ్జులు యూనియన్ పోలీసుల వశమైనట్లు మద్రాసుప్రభుత్వం ప్రకటిస్తున్నది.

సైనిక రక్షణతో బస్సుల నడక

సరిహద్దు పరిస్థితి గురించి కృష్ణాజిల్లా కలెక్టరు వివరణ

విజయవాడ, జూన్ 21: హైదరాబాద్, కృష్ణాజిల్లా, నల్గొండలోను, మునగాల ప్రాంతాలలోను శాంతి నెలకొనివచ్చినదనీ, సంఘటనలు జరుగుచున్నట్లు వార్తలేమీ లేవనీ కృష్ణాజిల్లా కలెక్టరు ఆర్. ఎస్. మలకుప్పన్ గారు కుంగాల, లింగగిరి పరగణాలలోపర్యటించిన అనంతరంనే డిక్కడకువచ్చి చెప్పిరి. కలెక్టరుగారు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారితో జగ్గయ్యపేట మునగాలలమధ్య నడిచు బస్సులలోని డ్రైవర్లను, కండక్టర్లను నిజాం పోలీసులు, రజాకార్లు బెదిరించుచున్నారని తెలిసి శనివారంనాడు మునగాల, లింగగిరి ప్రాంతాలలో పర్యటించుటకు వెళ్లిరి. కొన్నిరోజుల కిందట నుండి నిజాం పోలీసులు, రజాకార్లు జగ్గయ్యపేటనుండి మునగాల లింగగిరి ప్రాంతాలకుబోవు బస్సుల డ్రైవర్లను, కండక్టర్లను విపరీతముగా బాధించుచున్నారు. తిమ్మనూడ బళ్ళాలలో ఎక్కించుకొని తాము తీసుకొని వెళ్లమన్నచోటులకు లేకపోతే లసిందరి నిజాం పోలీసులు డ్రైవర్లను కండక్టర్లను బాధించుచున్నారు. అందువలన బస్సుల యజమానులు భయపడి జూన్ 15 నుండి బస్సులను నిలిపివేసిరి.

జగ్గయ్యపేటనుండి మునగాల ప్రాంతాలకుబోవు బస్సులకు, తపాలా బస్సులకు సైనిక రక్షణ ఏర్పాటు చేయబడినదనీ, బస్సులు యథాప్రకారంగా నడుచుచున్నదనీ నేటి మధ్యాహ్నం కలెక్టరుగారు చెప్పిరి. కలెక్టరుగారు రోడ్డుమీద నిజాం పోలీసు అధికారులతో సంప్రదించి, యీ విషయంలో నిజాం పోలీసులు ఇండియా పోలీసులతో సహకరించవలసినదని చెప్పినారు. నిజాం పోలీసుల అధికారులుకూడ అందుకు సమ్మతించినారు.

నిజాం అధికారి ప్రకటన

మునగాల, లింగగిరి పరగణాలకు జరిగే రవాణా వస్తువుల రవాణాను నిలిపివేయవలసిందిగా నిజాం ప్రభుత్వము ఉత్తరువు చేయలేదని నిజాం అధికారి చెప్పెను. మునగాల ప్రాంతాలకు సంస్థాన భూభాగంగుండా జరిగే వస్తువుల రవాణాను నిలిపివేయ. లన్నిందిగా నిజాం ప్రభుత్వము రోడ్డు పోలీసులకు ఉత్తరువుచేసినదని ప్రకటింపబడిన వార్తను యితడు ఖండించెను.

నిజాంబస్సులు పునః ప్రారంభం

హైదరాబాద్, జూన్ 21: పెట్రోలు కొరతవలన యీ నెల 16 నుండి నిలిపివేయబడిన బస్సులు తిరిగి యీ నెల 29 నుండి నడవగలవని తెలియుచున్నది. ఈ బస్సులు హైదరాబాద్ కేంద్ర పరిపాలన కాలయములో కనిపెట్టబడిన కొత్త నూనెతో నడుపబడుట. ఈ కొత్తనూనె కేరుసెనగనూనె, పవర్ ఆల్కహాలుల మిశ్రమమట. దీని ఖరీదు డీజెల్ ఆయిల్ కంటె మూడురెట్లు ఎక్కువట.

కృష్ణాతీరాల్లో అనుమానాస్పదులు, గూండాల అరెస్టు

విజయవాడ, జూన్ 22: స్థానిక పోలీసులు నిన్న సాయంకాలం దాదాపు 100 మంది గూండాలను, అనుమానాస్పదంగా ఉన్నవారిని అరెస్టు చేసిరి. ఈ అరెస్టులు ప్రజా రక్షణ దృష్టితో జాగ్రత్తకొరకు చేయబడినవి. విజయవాడ తాలూకా కల్లూరు ప్రాంతంగా ప్రభుత్వముచే నిర్ణయించబడినది. ఈ విధంగానే, గుడివాడ, మచిలీపట్నం, నూజివీడు మొదలగు జిల్లాలోని యితర ప్రాంతాలలోకూడ నిన్న సాయంకాలం అనుమానాస్పదంగా ఉన్నవారిని, గూండాలను అరెస్టు చేసిరి. ఇంకను రేపు అరెస్టులు జరుగుచునే యున్నవి. (స్వ. వి)

హైదరాబాదులో ముద్దెడ పాసింజర్ను పడగొట్టుటకు ప్రయత్నం

హైదరాబాద్, జూన్ 23: నిజాం సంస్థాన క్షేత్రమైన భోగర్ ముద్గోల మధ్య ముద్గోలకు వెళ్లే 28 వ నంబరు పాసింజరును పడగొట్టుటకై, జూన్ 21 తేదీన పట్టాలు నడులు చేసినదనీ, కాని పోలీసు బండి అప్పుడప్పుడు కాస్త సురక్షితముగా గమ్యస్థానము చేరుకొన్నదనీ, నిజాం ప్రభుత్వం నేడొక ప్రకటన చేసెను. ఎవరో దొంగచాటుగా రైలు బండి మీద కాల్పులు జరిపిరనీ, కనుక తీవ్రముగా గాయపడైన వనికుంది ప్రభుత్వం ప్రకటన చేయుచున్నది.

వెబవాన కమిషనరు

వెంకటాద్రి వాడుకాగా శ్రీ వెబవాన కమిషనరుగా కవిరాజగారు నియమింపబడిరి. వారు కంటోన్మెంటు బోర్డు తీర్పుకాందురు. కవిరాజగారు ఈరోజే కమిషనరుగా ఉంటిరి.

గాంధిమహాత్ముని హత్యలో వివిధ ముద్దాయిల పాత్రలు

ప్రాసిక్యూషన్‌వాదమును వివరించుచు న్యాయవాది దప్తారే ఆరోపణ

